# World Theatre Day

International Theatre Institute ITI - World Organization for the Performing Arts

**ప్రపంచ రంగస్థల దినోత్సవ 2019 సందేశం – రచయిత**

**కార్లోస్ సెల్డ్రాస్ - జీవిత చిత్రం**

**తెలుగు అనువాదం**

---

**కార్లోస్ సెల్డ్రాస్,క్యూబా**

**రంగస్థల దర్శకుడు, నాటక రచయిత,విద్యావేత్త,ప్రొఫెసర్**

కార్లోస్ సెల్డ్రాన్ ఎన్నో అవార్డ్లు గెలుచుకున్న, గొప్ప పేరు గాంచిన నాటక దర్శకుడు, నాటక రచయిత, విద్యారంగ నిపుణుడు, ప్రొఫెసర్. ఈయన హవానా, క్యూబా లో నివసిస్తూ, అక్కడి నుండే తమ నాటక సంబంధమైన పరిజ్ఞానాన్ని ప్రపంచం మొత్తం వ్యాప్తి చేస్తున్నారు.

క్యూబాలో హవానాలో 1963లో జన్మించారు, కార్లోస్ సెల్డ్రాన్ మొట్టమొదట నాటకం పట్ల తన ప్రేమను, ప్రతిభను హవానాలోని హయ్యర్ ఇన్స్టిట్యూట్ అఫ్ ది ఆర్ట్స్ లో మెరుగులు దిద్దటం ప్రారంభించి, అక్కడే అయన పెర్ఫార్మింగ్ ఆర్ట్స్ స్టడీస్ లో(Performing Arts Studies) బాచిలర్ డిగ్రీ పొందారు. 1986 లో ఆనర్స్ పట్టా తరువాత, వెంటనే తన నేర్చుకొన్న విద్యను అదే రంగంలో వృత్తిగా చేపట్టి, మొదట నివాస సలహాదారుగా పని చేస్తూ, ఆ తరువాత నివాస రంగస్థల దర్శకుడిగా హవనాలో తెఅత్రో బుఎన్దిఅకి (Teatro Buendia) పని చేసారు.

ఆయన ఈ పదవిలో 1996 వరకు పని చేసారు. అదే సమయంలో తన సొంత నాటక సమూహాన్ని సృష్టించాలని నిర్ణయం తీసుకున్నారు. అది ప్రస్తుత ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన అర్గోస్ తీయత్రో (Argos Teatro). క్యూబాలోని హవానాలోనే కేంద్రంగా అర్గోస్ తీయత్రో తమ యూరోపియన్ క్లాసిక్స్, సమకాలీన అమెరికన్ నాటకాల ప్రదర్శనలతో పేరు పొందింది. మొదటి నిర్మాణంలో కార్లోస్ సెల్డ్రాన్ ప్రతిభావంతమైన నాయకత్వంతో రంగస్థల దర్శకుడిగా గొప్ప ఖ్యాతి సంపాదించుకున్నారు.

అర్గోస్ తీయత్రో ప్రదర్శనలు ఆధునిక యురోపియాన్ నాటకాన్ని ప్రామాణికంగా కొత్త జీవితానికి ఊపిరి పోసే లక్ష్యంగా,బ్రేచ్ట్(Brecht),బెకెట్త్(Beckett),ఇబ్సెన్(Ibsen)మరియుస్త్రిండ్బెర్గ్(Strindberg) ప్రదర్శనలతో యూరోపియన్ నాగరికత, అలవాట్లను లాటిన్ అమెరికన్ శ్రోతలకు దగ్గరకు చేర్చాయి. వివిధ సందర్భాలలో ప్రాంతీయ కళాకారులైన గొంజాలెజ్ మేలో(Gonzalez Melo) నిర్మాణాలను చూపిస్తూ వాళ్ళు క్యూబన్ రచయితలకు ఎంతో పని చేసారు. ఇటువంటి అనేక సంప్రదాయాల సమూహం అర్గోస్ తీయత్రో , క్యూబాలో నాటక సమూహాలలో ఒక

గొప్ప ప్రాముఖ్య నాటక సమూహంగా, ఎల్లలు దాటి ప్రదర్శించడానికి తోడ్పడ్డాయి. ప్రదర్శన కళాకారులకు సంబంధించిన ఒక భాషను కనుగొనడానికి పని చేస్తున్న వారి ప్రముఖ నటనా ప్రయోగశాల, ప్రపంచాన్ని ఒక్క చోటికి చేర్చే ప్రాముఖ్యతకు అంకురార్పణగా పరిగణించబడుతుంది.

ఈ రోజు వరకు ఈ కంపెనీ ఉన్నత శిఖరంలో ఉండటానికి కారణం దాని నిర్మాణమైన టెన్ మిలియన్ (Ten Million) అనే శీర్షిక కలిగినది, ఇది కార్లోస్ సెల్డ్రాన్ ఆయన స్వయంగా రచించి, దర్శకత్వం చేసారు. ఈ రచన విమర్శనాత్మక ప్రశంసలు గెలుచుకొంది, క్యూబాలో, అంతర్జాతీయంగా రెండు చోట్ల ప్రదర్శింపబడింది. వీరి ఇటీవలి 2018 లో ప్రదర్శించిన మిస్తేరిఒస్ పెకువినస్ పిఎజాస్ (Misteries and Small Pieces) కూడా కార్లోస్ సెల్డ్రాన్ చేత రచించి, దర్సకత్వం వహించబడింది, ఇది కూడా ప్రేక్షకుల మన్ననలు పొందింది.

క్యూబాకి మరియు అంతర్జాతీయ నాటకంకు అటువంటి ప్రాముఖ్యతను తెచ్చిన కార్లోస్ సెల్డ్రాన్ ను అవార్డ్లు, ప్రశంసలతో లెక్కలేనన్ని సందర్భాలలో గుర్తింపుతో పలకరించాయి. అయన ఉత్తమ రంగస్థలీకరణ అంశంలో అనేక సందర్భాలలో క్యూబన్ థియేటర్ క్రిటిక్స్అవార్డును అత్యద్భుతంగా 16 సార్లు 1988 నుండి 2018 వరకు గెలుచుకున్నారు. ఈ విమర్శనా ప్రశంసలను మించి ఈయన తన దేశం మరియు ప్రపంచం నుండి గుర్తింపు పొందారు, 2000 లో నేషనల్ దిస్టిక్షణ్ అఫ్ క్యూబా కల్చర్ అవార్డు (National Distinction of Cuba Culture) 2016లో క్యూబా నేషనల్ థియేటర్ అవార్డును అనేక మంది మధ్యన గెలుపొందారు.

ఈ ఉన్నతమైన వృత్తిలో ఉన్న సమయంలో , కార్లోస్ సెల్డ్రాన్ క్యూబా, సౌత్ అమెరికా,యూరోప్ లోని ఉన్నత సంస్థలలో ప్రొఫెసర్ స్థానంలో పని చేస్తూ, స్ఫూర్తినిస్తూ, అందరికీ సహాయం చేయడానికి అంకితం అయిపోయారు. ఆయన తనంతట తాను తన విజ్ఞానాన్ని అభివృద్ధి చేసుకోవటానికి నిరంతరంగా శ్రమించి, 2011 లో రీ జుఆన్ కార్లోస్ యూనివర్సిటీ అఫ్ మాడ్రిడ్ (Rey Juan Carlos University of Madrid) నుండి మాస్టర్స్ పట్టా అందుకున్నారు. కార్లోస్ సెల్డ్రాన్ బోధనా నైపుణ్యాల వలన ఆయనను క్యూబన్ హయ్యర్ ఇన్స్టిట్యూట్ ది ఆర్ట్స్ లో ( Cuban Higher Institute of the Arts) 20 ఏళ్ళకు కంటే ఎక్కువ కాలం అధ్యాపక వృత్తిలో ఉండేటట్లు చేసాయి, ఇంకా రంగస్థల దర్సకత్వంలో మాస్టర్స్ డిగ్రీ కోర్సుకు 2016 నుండి అధిపతిగా సేవలందిస్తూ, క్యూబన్ నాటక కుటుంబంలో తరువాతి తరాలకు తన జ్ఞానాన్ని విస్తరిస్తున్నారు. అదే సమయంలో దర్సకత్వం, నాటక రచయితగా అర్గోస్ తీయత్రో ద్వారా ఆయన తన కళాత్మక భావాలను ప్రదర్శించే మార్గం కనుగొన్నారు.

**తెలుగు అనువాదం: డా.పి.వి.రాధిక, విజయవాడ, ఆంధ్రప్రదేశ్.**